రోగులకు తప్పని అవస్థలు

- ఎయిమ్స్ వద్ద నిలపని ఆర్టీసీ బస్సులు
- ఎండలోనే ప్రయాణికుల పడిగాపులు
- బస్సులు ఆగేలా చూడాలని వేడుకోలు


ఎయిమ్స్ ఎదుట బస్సుల కోసం ఎండలో ఉన్న రోగులు, ప్రయాణికులు

బీబీనగర్ : మండల కేంద్రంలోని ఎయిమ్స్ వైద్య కళాశాలలో వైద్యసేవలు రోజురోజుకు విస్తరిస్తుండడంతో వివిధ ప్రాంతాల నుంచి వందల సంఖ్యల్లో రోగులు వైద్య పరీక్షల కోసం వస్తున్నారు. ఈ ఆస్పత్రికి వచ్చే రోగులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రి ప్రధాన రహదారి వెంట ఉన్నప్పటికీ ఎయిమ్స్ ఎదుట ఆర్టీసీ బస్సులు నిలపకపోవడంతో రోగులు నానా అవస్థలు పడుతున్నారు. ఎయిమ్స్‌కు అవతలి వైపు బస్‌షెల్టర్ ఏర్పాటు చేసిన హైవే అధికారులు ఎయిమ్స్ పక్కన బస్‌షెల్టర్ లేకపోవడంతో రోగులు, వారి వెంటవచ్చే సహాయకులు బస్సుల కోసం ఎదురుచూస్తూ ఎండకు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంలో యాదగిరిగుట్ట డిపోకు చెందిన బస్సులే కాకుండా జనగాం, వరంగల్, హన్మకొండ, సికింద్రాబాద్, ఉప్పల్, చెంగిచర్ల, జేబీఎస్ డిపోలకు చెందిన బస్సుల రాకపోకలు ఉన్నప్పటికీ ఎయిమ్స్ వద్ద అవి నిలపడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

అందుబాటులో బస్‌షెల్టర్లు లేకపోవడంతో..

ఎయిమ్స్ ఎదుట ప్రయాణికులకు అనుకూలంగా బస్‌షెల్టర్లు లేకుండా ప్రధాన రహదారికి కనిపించకకుండా సర్వీస్‌రోడ్డులో ఎదురుగా కాకుండా దూరంగా రోడ్డుకు ఇరువైపులా బస్‌షెల్టర్లు ఉండడంతో బస్సులను నిలపకపోగా ప్రయాణికులు నేరుగా ప్రధాన రహదారిపైకి వచ్చి బస్సుల కోసం వేచిఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

ప్రధాన రహదారి పైనుంచే..

ఎయిమ్స్ వద్ద ఉన్న బస్‌షెల్టర్లు హైదరాబాద్ వైపు వెళ్లే దారిలో ప్రధాన రహదారిపై ఉండడంతో కొని బస్సులనే నిలుపుతున్నారు. కాని వరంగల్ వైపు వెళ్లే మార్గంలో బస్‌షెల్టర్ సర్వీస్‌రోడ్డులో దూరంగా కనిపించకుండా ఉండడంతో ఆర్టీసీ బస్సులను నిలపడం లేదు. కాగా కొండమడుగు మెట్టు వద్ద సర్కిల్ పాయింట్ నుంచి బస్సులు సర్వీస్ రోడ్డు గుండా వచ్చి ఎయిమ్స్ వద్ద ప్రధాన రహదారిపై నుంచి వెళ్లాలని గతంలో ఆర్టీసీ అధికారులకు ఎయిమ్స్ అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించిన అవేవి పట్టించుకోకుండా ఆర్టీసీ సిబ్బంది వ్యవహరిస్తుండడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో గంటల తరబడి వేచి ఉండి నిరాశతో ప్రయాణికులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎయిమ్స్ ఎదుట ఆర్డీనరి, ఎక్స్‌ప్రెస్ బస్సులను నిలిపేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఎండలోనే నిలబడాల్సి వస్తుంది



నాకాలి వైద్యం కోసం ఎయిమ్స్ ఆస్పత్రికి వచ్చాను. వైద్యసేవలు బాగానే ఉన్నా తిరిగి వెళ్లేటప్పుడు బస్సుల కోసం ఎదురుచూసి అవస్థలు పడుతున్నాం. ఎండలోనే బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తుంది. కాలికి గాయంకావడంతో బస్‌షెల్టర్ లేక ప్రమాదమని తెలిసినా డివైడర్‌పైనే బస్సు కోసం కూర్చొక తప్పడం లేదు.

– యాదగిరి, వాడ

బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలి



గంటకుపైగా ఆర్టీసీ బస్సుల కోసం రోడ్డు మీద నిలబడినా నిలపడం లేదు. రోడ్డు పక్కనే ఎండలో బస్సుల కోసం పడిగాపులు కాస్తున్నాం, బస్‌షెల్టర్ గుండా బస్సులు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలి.

– కృష్ణవేణి జనగాం

దుకాణాలు కోల్పోయిన బాధితులను ఆదుకుంటాం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


బాధితులకు పత్రాలు అందజేస్తున్న బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట : యాదాద్రి ఆలయ అభివృద్ధిలో భాగంగా యాదగిరిగుట్ట పట్టణంలో దుకాణాలు కోల్పోయిన బాధితులను ఆదుకుంటామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం పట్టణంలోని ప్రధాన రహదారి, సర్కిల్ రోడ్డు సమీపంలో దుకాణాలు కోల్పోయిన నిర్వాసితులకు వైటీడీఏ ఆధీనంలోని దుకాణాల సముదాయంలో కేటాయించిన దుకాణాల పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అర్హులందరికీ త్వరలోనే పత్రాలను అందజేస్తామన్నారు. ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో యాదగిరిగుట్ట పట్టణంలో ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. దుకాణాల సముదాయాల్లో పెండింగ్ పనుల్లో త్వరితగతిన చేయించి, వాటిని బాధితులకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఆర్డీఓ అమరేందర్, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అవినీతిపై విచారణ


విచారణ జరుపుతున్న అధికారులు

భువనగిరి రూరల్ : మండలంలోని నమాత్‌పల్లి గ్రామ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం చైర్మన్ అతికం లక్ష్మీనారాయణగౌడ్ అవినీతికి పాల్పడినట్లు సింగిల్‌విండో మాజీ వైస్‌చైర్మన్ ఎల్లంల జంగయ్యయాదవ్ ఫిర్యాదు మేరకు శనివారం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సుమతి, ఎండోమెంట్ అధికారి నరేందర్‌రెడ్డి ఆలయంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ విచారణపై త్వరలో నివేదిక ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. వారి వెంట ఆలయ పూజారి పవన్, గ్రామస్తులు కంబాలపల్లి భిక్షపతి, మట్ట శంకర్‌బాబు, బత్తిని నరేష్‌కుమార్‌గౌడ్, ఎల్లంల వెంకటేశ్‌యాదవ్, జిట్ట అశోక్‌రెడ్డి, బత్తిని సుధాకర్, మట్ట బాలకృష్ణ, మట్ట సైదులు, సుర్పంగ నర్సింహ, సుర్పంగ కృష్ణయ్య, ఎల్లంల నర్సింహ తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

కూరెళ్లకు పలువురి సన్మానం


కూరెళ్ల విఠలాచార్యను సన్మానిస్తున్న బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు

రామన్నపేట : పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన మధురకవి కూరెళ్ల విఠలాచార్యను బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ శనివారం మండలంలోని వెల్లంకి గ్రామంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఆయన వెంట నాయకులు కలిమెల నర్సింహ, బుంగ యాదయ్య, మాజీ ఎంపీటీసీ కూరెళ్ల నర్సింహాచారి ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని మోడల్‌స్కూల్‌లో 6వ తరగతిలో ఉన్న 100సీట్లతో పాటు, 7నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీహెచ్ నరేశ్‌కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈనెల 22లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లా కమిటీ సభ్యుడిగా అజయ్


దావనూరి అజయ్

రామన్నపేట : మండల కేంద్రానికి చెందిన దావనూరి అజయ్‌ని నెహ్రూ యువ కేంద్రం సంఘటన్ జిల్లా సలహా కమిటీ సభ్యుడిగా నియమిస్తూ కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ వారు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో యువత సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కల్లుగీత కార్మిక సంఘం కమిటీ ఎన్నిక


ఎన్నికైన పాలకవర్గం సభ్యులు

భువనగిరి రూరల్ : మండలంలోని నందనం గ్రామంలో శనివారం కల్లుగీత కార్మిక సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా మట్ట బాల్‌రాజ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మట్ట కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా మట్ట సత్తయ్యగౌడ్, ఎర్ర హరిబాబు, సభ్యులుగా మట్ట బాల్‌రాజ్‌గౌడ్, బుడిగె చిన్న బాల్‌రాజ్, పంజాల లచ్చయ్య, సుర్వి కాటంరాజు, సిద్దగోని చిన్న నర్సింహలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగెల్లి సత్యనారాయణ, మట్ట శంకర్‌బాబు, మట్ట ధనుంజయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన


నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీఓ జనార్దన్‌రెడ్డి

గుండాల : మండలంలోని వెల్మజాల గ్రామంలో చేపడుతున్న నర్సరీ పనులను శనివారం ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో తనిఖీలు చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసి చేపడుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులున్నారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా చంద్రమోహన్

భువనగిరి క్రైం : పట్టణానికి చెందిన న్యాయవాది పోతాల చంద్రమోహన్ ముదిరాజ్ న్యాయవాదుల అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు, శనివారం ఆయనను నియమిస్తూ రాష్ట్ర కార్యవర్గం నియామకపత్రం అందజేశారు. అనంతరం ఆయన హైదరాబాద్ త్యాగరాజ గానసభలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ముదిరాజులకు సంబంధించిన వివాదాలు కోర్టులో అధికంగా నడుస్తున్నాయని, ఆ వివాదాలపై న్యాయ సలహాలు సూచనలతో పాటు నిరుపేద ముదిరాజులకు ఉచితంగా కోర్టులో దావా వేసి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. తన నియామకానికి సహరించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది అశోక్, ఉపాధ్యక్షుడు రెడ్డబోయిన వినోదుకు కృతజ్ఞతలు తెలిపారు.

విరాళం అందజేత

బీబీనగర్ : మండలంలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శనివారం ఘట్‌కేసర్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్‌కు చెందిన చెర్కు ధనుంజయ్‌గౌడ్ రూ.లక్ష విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లక్ష్మీపద్మావతి, ధర్మకర్తలు అశోక్, గుప్తా, రాజేశ్వర్, యాదగిరి పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ : పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లోతుకుంట ఆదర్శ పాఠశాల 10వ వార్షికోత్సవ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఇంగ్లిష్ పరిజ్ఞానం అలవర్చుకోవాలని, దానితో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. పాఠశాల నుంచి వలిగొండ వరకు సీసీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని, త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని వారి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరుతీసుకు రావాలని అన్నారు. అనంతరం కస్తూరిబా బాలిక పాఠశాలలో బెంచీల కొరత ఉందని తెలుసుకుని స్వంతంగా బెంచీలు సమకూరుస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా లోతుకుంటలో ప్రభుత్వ భూమిలో క్రీడా ప్రాంగణానికి కావల్సిన స్థలాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వలిగొండ, ఎం తుర్కపల్లి గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, సర్పంచ్ బచ్చయ్య, ఎంపీటీసీ పల్లెర్ల భాగ్యమ్మరాజు, మోడల్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ రాము, కస్తూరి పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గా, ఎఫ్ఎస్‌సీఏ అధ్యక్షుడు కొండూరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రాంరెడ్డి మృతికి ఎమ్మెల్యే సంతాపం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కందాడి రాంరెడ్డి(65) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, నాయకులు మర్రి నర్సింహారెడ్డి, సామ మోహన్‌రెడ్డి, కందాడి యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ మన్నె పద్మారెడ్డి, పక్కీరు మల్లారెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి, కాసుల అంజయ్య, రాంరెడ్డి, పక్కీరు సుధాకర్‌రెడ్డి, తిరుమలేశ్, సతీష్‌చారి ఉన్నారు.

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


బొమ్మలరామారం : స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు


రాజాపేట : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

భువనగిరి : పట్టణంలోని సాధన హైస్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. వివిధ హోదాల్లో విద్యార్థులు అధికారుల వేషధారణతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జిట్టా ధనాప్‌రెడ్డి, ప్రిన్సిపల్ సంగీత, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, రవి, స్వప్న, భవానీ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉన్నతాధికారులుగా, ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటలక్ష్మి, స్టాలిన్ బాబు, పట్టాభిసీతారామయ్య, క్రిష్ణమూర్తి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ విద్యాలయంలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బండిరాజుల శంకర్, వైస్ ప్రిన్సిపల్ టి.రమేష్, జూకంటి సిద్దులు, బీమేశ్, గుండు లలిత, జయమ్మ, వాణిశ్రీ, స్వరూప, పరమేశ్వరి, అన్నపూర్ణ, పావని, దీపిక, కవిత పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురం ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.రమాదేవి, ఉపాధ్యాయులు రుణ, కె.రమేష్, బింగి భాస్కర్, నీరద, బాలభవానీ, సత్యనారాయణ, పీఈటి సంపత్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలి


స్టడీ మెటీరియల్ అందజేస్తున్న చల్లా తేజ

తుర్కపల్లి : విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చల్లా తేజ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేసి ఆయన మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. పాఠశాలలో కోతుల బాధ తీర్చడానికి గ్రీల్స్ ఏర్పాటుకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమోల్ల వెంకటేశ్, జగదీష్, రంజిత్, హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ప్రత్యేక అధికారులకు వీడియో కాన్ఫరెన్స్


మోత్కూరు : వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

మోత్కూరు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రిన్సిపాల్ సెక్రెటరీ సందీప్‌కుమార్, సుల్తాన్యాలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడారు. ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీల్లో చేపట్టాల్సిన విధులు, బాధ్యతలపై వివరించారు. కాన్ఫరెన్స్‌లో ఎంపీడీఓలు మనోహర్‌రెడ్డి, చంద్రమౌళి, తహసీల్దార్‌లు రాంప్రసాద్, శేషగిరిరావు, డిప్యూటీ తహసీల్దార్‌లు ఉపేందర్, సత్యనారాయణ, ఎంపీఓలు ఎండీ.రవూఫ్‌అలీ, ప్రేమలత, వెటర్నరీ ఏడీ మోతిలాల్, ఏఓ అరుణకుమారి, సీడీపీఓ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, పంచాయతీరాజ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ పాల్గొని ప్రత్యేక అధికారుల పాలనపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎంఏఓ లావణ్య, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ యాకూబ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో ఆకర్ష్‌కు గోల్డ్‌మెడల్


ఆకర్ష్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్

యాదగిరిగుట్ట : గోవాలో జనవరి 27, 28, 29వ తేదీల్లో జరిగిన టి.నేషనల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో తైక్వాండో, బాక్సింగ్, వాలీబాల్ ఈవెంట్‌లలో పట్టణంలోని శ్రీగౌతమ్ పాఠశాల విద్యార్థి పెండెం ఆకర్ష్ గోల్డ్‌మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మిర్యాల దుర్గాప్రసాద్ శనివారం విద్యార్థిని అభినందించారు. గోల్డ్‌మెడల్ సాధించి యాదగిరిగుట్టకు, పాఠశాలకు పేరు తీసుకురావడం గర్వకారణం అన్నారు. అనంతరం పీఈటీలు సురేష్, జోసఫ్, యాకూబ్, రహీమా, ఉదయ్‌లను సైతం ఆయన అభినందించారు.

పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఈనెల 7నుంచి 14వరకు పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బాలశంకర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పెషల్ డ్రైవ్‌కు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

గ్రామ పాలకవర్గాలకు ఘన సన్మానం


ఆత్మకూరు(ఎం) : సర్పంచ్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

భువనగిరిరూరల్ : గ్రామపంచాయతీల పాలకవర్గం పదవీకాలం ముగియడంతో మండలంలోని సిరివేణికుంట గ్రామసర్పంచ్ పడాల అనితవెంకటేష్, వార్డు సభ్యులను శనివారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చెన్న అమృత పద్మారెడ్డి, రావుల భరత్‌కుమార్, బొర్ర మమతనవీన్, ఆకుల కిషన్, నాగు లక్ష్మీబాయి కిష్టయ్య, బోగ పద్మయ్య, బొర్ర పద్మయ్య, ధనమ్మ, రంగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కూరెళ్ల గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో గ్రామస్తులు శనివారం గ్రామ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్యయాదవ్, ఉపసర్పంచ్ కొమ్ము నరేష్‌తో పాటు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం


సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

తుర్కపల్లి : మండలంలోని దత్తాయపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు వివిధ వేషధారణలతో నృత్యాలు చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసప్రతాలు, మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ బీకునాయక్, ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మాజీ సర్పంచ్ వెన్నకూచి రాంమోహన్ శర్మ, లింగారెడ్డి, వెంకటేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ అనిల్, సిద్దారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

చౌటుప్పల్ : కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులు, పేదల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేషం అన్నారు. శనివారం పట్టణంలో జరిగిన సమావేశంలో సమ్మెకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులు, పేదలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.పాష, నాయకులు నందీశ్వర్, వెంకటేశం, యాదయ్య, కృష్ణ, శ్రీను, సత్యం, రాఘవరెడ్డి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అద్వానీకి భారతరత్న ప్రకటించడంపై హర్షం

చౌటుప్పల్ : బీజేపీ అగ్రనేత లాల్‌కృష్ణ అద్వానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన భారతరత్న ప్రకటించడం పట్ల బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు మాట్లాడారు. భారతదేశ అభివృద్ధిలో అద్వాని పాత్ర ఎంతో కీలకమన్నారు. అయోధ్యలో హిందువుల చిరకాల కోరికగా ఉన్న రామమందిర నిర్మాణం కోసం ఆయన చేపట్టిన ఉద్యమం ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భారతరత్నతో సరైన గౌరవం దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఊడుగు వెంకటేశం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, కాసుల వెంకటేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కట్ట కృష్ణ, ఉబ్బు బుచ్చయ్య, ఎర్ర గణేష్, పోలోజు భాస్కర్‌చారి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో వయోభారంతో మృతి చెందిన బర్ల ఈశ్వరమ్మ కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి తన తండ్రి సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. బోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కూనూరు సాయికుమార్ అంతటి ప్రశాంతి అనే డిగ్రీ విద్యార్థి వైద్యఖర్చులకు రూ 10వేలు, రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూనూరు అంజయ్యకు రూ.3వేలు అందజేశారు.

సంక్షిప్త సమాచారం

ఘనంగా విజయోత్సవ ర్యాలీ

భువనగిరి : అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ట మహోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో ప్రధాన రహదారిలో సంకీర్తనలు చేస్తూ మహిళలు కోలాటం వేశారు. ఈ సందర్భంగా స్థానిక కన్యకా పరమేశ్వరాలయంలో శ్రీరామచంద్రులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని డిజిటల్ స్క్రీన్ ద్వారా తిలకించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, చందా మహేందర్‌గుప్తా, గజ్జల సంతోష్, నాగభూషణం, జిల్లా రమణ, బెలిదే వెంకటేష్, రవి, సందీప్, శ్రవణ్, శ్యామ్ పాల్గొన్నారు.

సమ్మెపై నోటీస్ అందజేత

సంస్థాన్ నారాయణపురం : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఈనెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెపై సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో నోటీస్ అందజేశారు. కార్మికుల సమస్యలపై నోటీస్‌లో పేర్కొన్నారు. నోటీస్ అందజేసిన వారిలో సంఘం నాయకులు దోనూరి నర్సిరెడ్డి, రాచకొండ కృష్ణయ్య, ఉస్మాన్, జనగాం లక్ష్మమ్మ, క్రాంతి, లింగస్వామి, సైదులు, లక్ష్మమ్మ తదితరులున్నారు.

నేడు ఉపాధిహామీ ఓపెన్‌ఫోరం

సంస్థాన్ నారాయణపురం : ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనుల తనిఖీలో భాగంగా నిర్వహించే ఓపెన్‌ఫోరమ్‌ను ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఏపీఓ ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కూనూరులో విద్యార్థుల సర్వే

భువనగిరి రూరల్ : మండలంలోని కూనూరు గ్రామంలో యూనిటీ ఎంబీఏ కళాశాల విద్యార్థులు విద్యలో భాగంగా శనివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల ప్రవర్తన, పరిజ్ఞానం, వారి నడవడిక గురించి సర్వేలో ప్రశ్నాపత్రం ద్వారా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఏ.ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ పి.గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ సరిత, ఏ.శ్రీనివాస్, ఏఓ సునిత, హెచ్ఓడీ సురేష్, అధ్యాపకులు రాధ, సంపత్, భరత్, నిఖిత, ఉమ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

వలిగొండ : మండలంలోని జంగారెడ్డిపల్లె గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది బద్దం రామకృష్ణారెడ్డి మాతృమూర్తి బద్దం సావిత్రమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గోమారి సుధాకర్‌రెడ్డి, మందడి జితేందర్‌రెడ్డి, మస్కు నర్సింహ, నానచర్ల రమేష్, సత్తయ్య, అంబటి మోహన్, నవీన్‌రెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాల సేకరణ

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన విద్యార్థుల కోసం శనివారం దాతల నుంచి నోట్‌పుస్తకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా దాత చిన్నగౌరాయపలి గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంజి పాండురంగం నుంచి నోట్‌పుస్తకాలను సేకరించారు. దాతల సహకారంతో సేకరించిన నోట్‌పుస్తకాలను విద్యార్థులకు అందజేయనున్నట్లు సంఘం అధ్యక్షుడు బల్ల యాదేష్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బింగి రాజు, నాయకులు బల్ల రాజు, భోగ శ్రీను, కొంగరి రాజు, బింగి దీపక్, గోలి కిరణ్, భాను, పిట్టల సత్యనారాయణ, నల్ల శంకర్, బండారి రాజు, శేఖర్, ఉదయ్ పాల్గొన్నారు.

ఎస్ఐకి సన్మానం

వలిగొండ : మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మహేందర్‌లాల్‌ను శనివారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బచ్చు శ్రీనివాస్, గజ్జెల అమరేందర్, డోగిపర్తి సంతోష్, బెలిద శ్రీనివాస్, అపిశెట్టి సంతోష్, గజ్జెల శ్రీధర్, చీకటిమల్ల హరిబాబు, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం

చౌటుప్పల్ : పట్టణంలోని వలిగొండ రోడ్డులో గల శివాలయంలో శనివారం పలువురు దాతలు మాలధారులకు అన్నప్రసాద వితరణ చేశారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జలిగమ నాగరాజు, అరుణ, సాయికృష్ణ, స్వామి, రమేష్, వెంకటరమణ, దాసు, రాములు, శ్రీను, రాజు, వెంకటేశం, శ్రీమన్నారాయణ, సాయి, సదానందం, నర్సింహ, గజేందర్, తదితరులు పాల్గొన్నారు.